

ఆర్డీటీ కోసం ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తాం

- ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యువల్‌పై టీడీపీ నేతలకు ప్రశ్నించే ధైర్యం లేదు
- త్వరలో రాష్ట్రపతి, పీఎంనూ కలుస్తాం
- ఏప్రిల్ 2న డెడ్‌లైన్
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత, మాజీ మంత్రి శైలజానాథ్, సమన్వయకర్త తలారి రంగయ్య


సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి (చిత్రంలో) తలారి రంగయ్య, డాక్టర్ శైలజానాథ్, వై.విశ్వేశ్వరరెడ్డి, మాదినేని ఉమా, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ

కార్యక్రమానికి హాజరైన పార్టీ శ్రేణులు, ఆర్డీటీ లబ్ధిదారులు

కళ్యాణదుర్గం/కుందుర్పి: కరువు పీడిత అనంతపురం జిల్లా అభివృద్ధికి, పేదల జీవన ప్రమాణాల పెంపునకు కృషి చేస్తున్న ఆర్డీటీని కాపాడుకోవడంలో భాగంగా అవసరమైతే ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తామని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేయాలంటూ కుందుర్పిలో మంగళవారం కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య ఆధ్వర్యంలో లక్ష పోస్టు కార్డుల ఉద్యమం కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షుడితో పాటు మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్, డాక్టర్ తలారి రంగయ్య, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, సీఈసీ సభ్యుడు మాదినేని ఉమామహేశ్వరనాయుడు, నియోజకవర్గ పరిశీలకులు మహేందర్ రెడ్డి హాజరయ్యారు.

ఆర్డీటీలా ఆదుకునే దమ్ముందా?

అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ... ఆర్డీటీలా రాజకీయాలకు అతీతంగా, నిస్వార్థంగా పేదలను ఆదుకునే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. ఎస్సీ, బీసీ కాలనీల్లో తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతుంటే మరో వైపు ఆదాయం కోసం మద్యాన్ని వరదలా ప్రవహింపజేస్తున్నారని మండిపడ్డారు. ఓ వైపు పంటలు ఎండిపోతున్నా హంద్రీ–నీవా ద్వారా నీటి ప్రవాహాన్ని 11 వేల క్యూసెక్కులకు పెంచి అన్ని చెరువులకూ నీళ్లిస్తామనే స్పష్టత కూడా ఇవ్వలేని అసమర్థ స్థితిలో చంద్రబాబు ప్రభుత్వం ఉందని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన పాలకులు గతాన్ని ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. చాలా ప్రభుత్వాలు పట్టించుకోని రోజుల్లో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు ఆర్డీటీ సైకిళ్లు, ఎద్దులబండ్లు, గుర్రపు బండ్ల ద్వారా నీటిని అందించిందన్నారు. స్నానానికి కూడా మినరల్ వాటర్ వాడే టీడీపీ ప్రభుత్వ పెద్దలకు పేదల కష్టాలు పట్టడం లేదన్నారు. సహజ సిద్ధంగా లభ్యమయ్యే నీటిని సైతం పాలకుల చేతకానితనం వల్ల రూ.5తో కొనుగోలు చేసి తాగాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టకపోయి ఉంటే పేదల పరిస్థితి దయనీయంగా ఉండేదన్నారు. జిల్లా ప్రజలకు మేలు చేస్తున్న ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేసే అంశంపై ఏప్రిల్ 2 వరకు వేచి చూస్తామని, అప్పటికీ చేయకపోతే పరిపాలనను పూర్తిగా స్తంభింపజేస్తామని హెచ్చరించారు. మతం ముద్ర వేసి పేదలకు ఆర్డీటీని దూరం చేసే కుట్రను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎంత కష్టమొచ్చినా ఆర్డీటీకి అండగా వైఎస్సార్‌సీపీ ఉంటుందన్నారు.

ప్రభుత్వాలు దిగివచ్చేలా పోరాటం

మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. తాను కూడేరులోని ఆర్డీటీ ఆస్పత్రిలో డాక్టర్‌గా పనిచేశానని గుర్తు చేశారు. ఆ సమయంలో ఆర్డీటీ సేవల్లోని నిబద్ధతను ఏ ప్రభుత్వాల్లోనూ తాను చూడలేదన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలోని ఎస్సీ కాలనీల్లో ఓ స్కూల్ నెలకొల్పడమే కాకుండా ప్రత్యేకంగా టీచర్‌ను నియమించి విద్యాభివృద్ధికి ఆర్డీటీ చేసిన అందించిన సేవల కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు బాగుపడ్డాయన్నారు. వేలాది మంది చదువుకుని ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ అంశంలో ప్రభుత్వాలు దిగి వచ్చే వరకూ అనంత వెంకట్రామిరెడ్డి, తలారి రంగయ్య నాయకత్వం కింద వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో అలుపెరగని పోరాటాలు సాగిస్తామని అన్నారు. ఆర్డీటీకి మద్దతుగా మాట్లాడే ధైర్యం టీడీపీ నేతలకు లేదన్నారు. వారే కనుక ప్రశ్నించి ఉంటే ఆర్డీటీకి ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో త్వరలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోదీని కలిసి జిల్లాలో ఆర్డీటీ ఆవశ్యకతను వివరించి, ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేయించి తీరుతామని పేర్కొన్నారు. విపత్కర పరిస్థితుల్లో మాంఛో ఫెర్రర్ గళం విప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా అభివృద్ధి, పేదల కోసం ఆయన గొంతు విప్పాలని, అవసరమైతే ఆర్డీటీని కాపాడుకునేందుకు 3 వేల గ్రామాల ప్రజానీకం ఆయన వెనుకే నిలుస్తుందని పేర్కొన్నారు.

సామాజిక బాధ్యతతో పోరాడాలి

వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. ఆర్డీటీ పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించి పోరాడాలని పిలుపునిచ్చారు. లక్షలాది మంది జీవన స్థితిగతుల మార్చిన ఫాదర్ ఫెర్రర్‌కు కళ్యాణదుర్గం ప్రాంతంలో గుడి కట్టారంటే ఆర్డీటీ అందించిన సేవలు ఏపాటివో అర్థం చేసుకోవచ్చునన్నారు. మతం పేరు చెప్పి ఆర్డీటీని ప్రజలకు దూరం చేయాలనుకోవడం మూర్ఖత్వమవుతుందన్నారు. ఇప్పటికైనా పాలకుల వైఖరి మారి ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేయకపోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు.

- జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. 56 ఏళ్లుగా జిల్లాలో పేదల అభ్యున్నతికి ఆర్డీటీ చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రభుత్వానికి సమాంతరంగా అన్ని రంగాల్లోనూ విస్తృత సేవలు అందిస్తోందన్నారు. క్రీడా రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచ స్థాయిలో అనంతపురం జిల్లా పేరు వినిపిస్తోందంటే దానికి ఆర్డీటీనే కారణమన్నారు. ఆర్డీటీ పరిరక్షణను బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు.
- ఎమ్మెల్సీ మంగమ్మ మాట్లాడుతూ.. కరువు పీడిత అనంతపురం జిల్లాలో రైతుల పక్షాన నిలిచి వ్యవసాయాన్ని సుసంపన్నం చేసింది ఆర్డీటీనే అని అన్నారు. డ్రిప్ పరికరాలు సమకూర్చడంతో పాటు విస్తృతంగా నీటి కుంటలు, చెక్‌డ్యాంలు నిర్మించి భూగర్భజలాల అభివృద్ధికి ఆర్డీటీ తీసుకున్న చొరవను కొనియాడారు. ఇలాంటి సంస్థను దూరం చేయడం కూటమి నేతలకు సరి కాదన్నారు. ఆర్డీటీ పరిరక్షణకు అందరూ కదలి రావాలన్నారు.

కార్యక్రమంలో పార్టీ వివిధ విభాగాల రాష్ట్ర కార్యదర్శులు కె.నాగరాజు, ములకనూరు తిమ్మరాయుడు, దొడగట్ట నారాయణ, టైలర్ వన్నూరుస్వామి, జానీ, రామాంజనేయులు, ఈ.రాము, గుర్రం లింగప్ప, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, ఎంపీపీలు కమలా నాగరాజు, చంద్రశేఖర్‌రెడ్డి, సోమనాథ్‌రెడ్డి, మారుతమ్మ, భీమేష్, నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల కన్వీనర్లు కురబ హనుమంతరాయుడు, సుధీర్, గొల్ల సూరి, ఎంఎస్ రాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, గొల్ల హనుమంతరాయుడు, వెంకటప్ప, ఎంపీటీసీలు, సర్పంచులు, పెద్ద సంఖ్యలో ఆర్డీటీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

సమయం లేదు..

మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ.. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఏనాడూ ఆర్డీటీకి కష్టం రాలేదన్నారు. 66 బోర్లు వేయిస్తే అన్నింటిలో సమృద్ధిగా నీరు పడ్డాయని గుర్తు చేశారు. ఆర్డీటీ పరిరక్షణ అంశంలో ఇక ఉపేక్షించాల్సిన సమయం లేదని, గాంధీ మహాత్ముడు చెప్పినట్లుగా డూ ఆర్ డై సిద్ధాంతాన్ని అనుసరిస్తూ మరణమా.. శరణమా అంటూ ప్రభుత్వాలను నిలదీయాల్సిన తరుణం ఆసన్నమైందని అన్నారు. పార్టీ తరపున ఈ ప్రాంతం, ఈ ప్రజల కోసం ఆర్డీటీ పరిరక్షణను భుజాలకు ఎత్తుకున్నామన్నారు. మన గొంచిగాడు... మన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు జీడిపల్లి నుంచి బీటీపీకి నీళ్లు ఇవ్వలేదు కానీ ఎక్కడో ఉన్న కుప్పానికి మాత్రం నీళ్లు తీసుకెళ్లారని ఎద్దేవా చేశారు. ఉప్పు సత్యాగ్రహంతో బ్రిటీష్ పాలకుల మెడలు వచ్చిన గాంధీజీ పోరాట స్ఫూర్తితో 50 పైసల పోస్టు కార్డు రాసి కేంద్ర ప్రభుత్వంలో కదలిక తెద్దామని పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియ ఉప్పెనలా సాగాలన్నారు. దీనిపై త్వరలో డిజిటలైజేషన్ చేసి, ఉద్యమాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. బైకు ర్యాలీలు, పాదయాత్రలు చూసి ఆర్డీటీ వచ్చేసిందంటూ హేళనగా మాట్లాడిన ప్రభుత్వ పెద్దలకు కనువిప్పు కలిగేలా పోరాటాన్ని ఉధృతం చేద్దామన్నారు.

క్లుప్తంగా

యువకుడి ఆత్మహత్య


తిరుమల (ఫైల్)

బొమ్మనహళ్: క్షణికావేశంలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు... బొమ్మనహళ్ మండలం ఉద్దేహళ్ గ్రామానికి చెందిన వెంకటేశులు, శ్రీదేవి దంపతులకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. గ్రామంలో బేకరీ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కుమారుడు తిరుమల (21) కర్ణాటకలోని బళ్లారిలో ఉన్న ఇండో–అమెరికన్ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతూ మధ్యలో వదిలేసి ఖాళీగా ఉంటున్నాడు. బుద్ధిగా చదువుకోవాలని తల్లిదండ్రులు పలుమార్లు సూచించినా తిరుమలలో మార్పు రాలేదు. ఇదే విషయంగా సోమవారం రాత్రి తల్లిదండ్రులు తీవ్ర స్థాయిలో మందలించారు. దీంతో గదిలోకి తలుపు వేసుకున్నాడు. మంగళవారం ఉదయం ఎంత సేపటికీ తలుపులు తీయకపోవడంతో బద్ధలుగొట్టి లోపలకు వెళ్లి చూశారు. అప్పటికే ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని విగతజీవిగా వేలాడుతున్న తిరుమలను గమనించి కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం అందుకున్న పోలీసులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తండ్రి వెంకటేశులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

SBI
RASMECC-61058, 2వ అంతస్తు, జూడియో షాపింగ్ మాల్ పైన,
కళ్యాదుర్గం రోడ్డు, అనంతపురము - 515 004.
PH NO : 08554 232444, E-MAIL: sbi.61058@sbi.co.in

ఇ–వేలం అమ్మకపు ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింది స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ–వేలం అమ్మకం ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు హామీదారు(లు)కు ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖాపెట్టిన / చార్జ్ చేసిన సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి ఉంచబడినవి సదరు ఆస్తులు అధికృత అధికారి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి **లాంఛనప్రాయంగా స్వాధీనత** చేసుకోబడి దిగువ నిర్దేశించబడిన నియమ నిబంధనలకు లోబడి అది **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ–వేలం వెబ్‌పోర్టల్ **https://baanknet.com** ద్వార విక్రయించబడుతాయి.

ఆసక్తిగల కొనుగోలుదార్లు ఏదైన బ్యాంక్ పనిదినములో సంబంధిత అధికారి గారి ముందస్తు అనుమతితో ఆస్తిని తనిఖీ చేసుకోవచ్చును.

రుణగ్రహీత చిరునామా: శ్రీ ఎబ్బిలి శ్రీనివాసులు తండ్రి ఎబ్బిలి సూర్యనారాయణ, H.No: 2-621,సిండికేట్ నగర్, అనంతపురం

NPA Account No: 1) 38273918948 (H/L), 2) 38418365128 (Topup)

బకాయి మొత్తం: 1) తేది **09-03-2026** నాటికి రూ. **11,39,135/-** (పదకొండు లక్షల ముప్పై తొమ్మిది వేల ఒక వంద ముప్పైఐదు రూపాయలు మాత్రమే), 2) తేది **09-03-2026** నాటికి రూ. **17,68,551/-** (పదహేడు లక్షల ఆరవై ఎనిమిది వేల ఐదు వందల యాభైఒకటి రూపాయలు మాత్రమే) + తో పాటు తేది **10-03-2026** నుండి తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥.

స్థిరాస్తి యొక్క పూర్తి వివరణ

అనంతపురము R.D. & S.R.D. పరిధిలోని రాచానపల్లి గ్రామ పంచాయతీ ఏరియాలోని ఆస్తి. ఈ ఆస్తి శ్రీ ఇ.శ్రీనివాసులు, తండ్రి ఇ.స్యూనారాయణ

బాబు	సర్వే నం.	A.C	A.C	H.S	ప్లాట్ నం.	A.C	H.S
ప్రభుత్వ ఖుష్కి	97	5.00 పైకి	0.04	0.016	38 పైకి	0.02	0.008

సరిహద్దులు : తూర్పు : కుమ్మరవాండ్ల ప్లాట్, **పడమర:** రోడ్డు, **ఉత్తరం** : వెంకటరాముడు యొక్క అదే ప్లాట్ నెం.లో మిగిలిన స్థలం **దక్షిణం** : పి.సి. రమణయ్య ప్లాట్. **కొలతలు : తూర్పు–పడమర** : 15 అడుగులు, **ఉత్తరం–దక్షిణం** : 59 అడుగులు.
మొత్తం విస్తీర్ణం : 96.8 చదరపు గజాలు.

రిజర్వు ధర	బయానా డిపాజిట్ (EMD)	బిడ్ పెంపుదల మొత్తం	ఇ–వేలం తేది మరియు సమయం
రూ. 31,20,000/-	రూ. 3,12,000/-	రూ. 25,000/-	09-04-2026, ఉదయం 11-00 నుండి మధ్యాహ్నం 01-00 వరకు (10 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులలో)

అమ్మకం బ్యాంకు వారి నియమ నిబంధనలకు లోబడి జరుపబడును. తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ–వేలంలో పాల్గొనుటకు ముందుగా M/S PSB Alliance **https://www.baanknet.com** వారి వెబ్ పోర్టల్లో **www.sbi.co.in/web/sbi - in - the - news /auction-notices,** హెల్ప్‌లైన్ నం. **829120220,** హెల్ప్‌లైన్ ఇ–మెయిల్ ఐడి: **support.baank.net@psballiance.com** మరియు ఇ–వేలం నియమ నిబంధనలు పూర్తి వివరములు పరిశీలించవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది. ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన వివరాల కోసం ఛీఫ్ మేనేజర్ మొబైల్ నం. **9438652232**, ఇ–మెయిల్ ఐడి : **sbi.61058@sbi.co.in** ఫీల్డ్ ఆఫీసర్ మొబైల్ నం. **9493571447,** మరియు అధీకృత ఏజెన్సీ మొబైల్ నం. **9492946359** వారి సోమవారం నుండి శనివారం వరకు పనివేళలో సంప్రదించవచ్చును.

తేది : 09-03-2026
స్థలం : అనంతపురము

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
RASMECC-61058, 2వ అంతస్తు, జూడియో షాపింగ్ మాల్ పైన,
కళ్యాదుర్గం రోడ్డు, అనంతపురము - 515 004.

यूनियन बैंक ऑफ़ इंडिया
भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అసెట్ రికవరీ బ్రాంచ్ – తిరుపతి
1వ అంతస్తు, S V క్యాంపస్ బ్రాంచ్, S V యూనివర్సిటీ అడ్మిన్ బిల్డింగ్ వెనుక, S.V. యూనివర్సిటీ బ్రాంచ్, ఫోన్: 8328565422. ఇ-మెయిల్: arb.tirupathi@unionbankofindia.bank.in

స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ–వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 మరియు 9 క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కోసం 15 రోజుల ప్రకటన. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 (6) మరియు 9(1)కు నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీ–కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ–వేలం అమ్మకం ప్రకటన. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/ ఛార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్)** అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడినవని, దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సదరు ఆస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. రిజర్వు ధర, బయానా మరియు బిడ్ ఇంక్రిమెంట్‌లు కూడా దిగువ తెలిపిన విధంగా ఉంటాయి.

ఇ–వేలం తేది మరియు సమయం: 27-03-2026, మ.12.00 గం.ల నుండి సా.5.00 గం. వరకు (10 నిమిషాల అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో)

రుణగ్రహీతలు/ తనఖాదారులు/ గ్యారంటార్‌లు: శ్రీ మోపూరి మురళి తండ్రి ఎం. బోరెడ్డి, ఇ.నం. 14-342, కమలానగర్, వార్డ్ నం.14, JK మార్కెటింగ్ సమీపాన, అనంతపురం, అనంతపురం - 515001, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా **శ్రీమతి ఆర్ శారద భర్త మోపూరి మురళి,** ఇ.నం. 14-342, కమలానగర్, వార్డ్ నం. 14, JK మార్కెటింగ్ సమీపాన, అనంతపురం, అనంతపురం - 515001, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా. **స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకొనవలసిన సెక్యూర్డ్ రుణం: 31-12-2025** నాటికి **రూ.1,45,16,012.75 పై.(ఒక కోటి నలభై ఐదు లక్షల పదహారు వేల పన్నెండు రూపాయల డెబ్బై ఐదు పైసలు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ, చార్జీలు.

విక్రయించబడే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: ఆస్తి నం.1: శ్రీ మోపూరి మురళి తండ్రి ఎం. బోరెడ్డి మరియు శ్రీమతి ఆర్. శారద భర్త శ్రీ మోపూరి మురళికి చెంది ఉండి అనంతపురం, అనంతపురం మున్సిపాలిటీ, JK మార్కెటింగ్ సమీపాన, కమలానగర్ వద్ద గల 3.20 సెంట్ల విస్తీర్ణం, బ్లాక్ 20, ప్రస్తుత వార్డ్ నం. 14(పాత నం. 4 మరియు కొత్త నం. 10), టి.యస్. నం. 2064/3 వద్ద ప్రస్తుత డోర్ నం. 14/342 (కొత్త నం. 14/271 కలిగిన భూమి మరియు భవనం (సెల్లార్ +G+4 అంతస్తులు). **సరిహద్దులు: తూర్పు:** నారాయణ గంగమ్మ పాత ఇల్లు, డి.నం. 14/341, ఇప్పుడు వి. విజయ కుమారికి చెందినది, **పశ్చిమం:** గాధంశెట్టి సుబ్బయ్యకు చెందిన డి.నం. 14/343తో పాత ఇల్లు, **ఉత్తరం:** తుమచర్ల రామకృష్ణయ్యకు చెందిన డి.నం. 14/346తో పాత ఇల్లు, **దక్షిణం:** రోడ్డు.

రిజర్వు ధర : రూ. **2,20,00,000/-** బయానా రూ. **22,00,000/-** బిడ్ పెంపుదల మొత్తం : రూ. **2,20,000/-**

విక్రయించబడే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: ఆస్తి నం.2: శ్రీ మోపూరి మురళి తండ్రి ఎం. బోరెడ్డికి చెంది ఉండి అనంతపురం జిల్లా మరియు SRD అనంతపురం, అనంతపురం గ్రామ భూమి, రాజీవ్ కాలనీ పంచాయతీ పరిధిలో గల ఎ. 0.11 సెంట్ల విస్తీర్ణం, సర్వే నం. 6/3లోని ఖాళీ ప్లాట్ నం. 38 మరియు 39, **సరిహద్దులు: తూర్పు:** 40 అడుగుల రోడ్డు, **పశ్చిమం:** ప్లాట్ నం. 43 మరియు 44, **ఉత్తరం:** 30 అడుగుల రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నం.40.

రిజర్వు ధర : రూ. **76,10,000/-** బయానా రూ. **7,61,000/-** బిడ్ పెంపుదల మొత్తం : రూ. **76,100/-**

విక్రయించబడే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: ఆస్తి నం.3: శ్రీ మోపూరి మురళి తండ్రి ఎం. బోరెడ్డికి చెంది ఉండి అనంతపురం, ప్రియాంక నగర్, రాజీవ్ కాలనీ, భారత్ గ్యాస్ గోడౌన్ వెనుక, డి.నం. 10-166 సమీపాన వార్డ్ నం. 10, ప్లాట్ నం.49, సర్వే నం. 6/3లోని ఖాళీ ప్లాట్. విస్తీర్ణం. 5.50 సెంట్లు. **సరిహద్దులు: తూర్పు:** 30 అడుగుల రోడ్, **పశ్చిమం:** ప్లాట్ నం. 54, **ఉత్తరం:** ప్లాట్ నం. 48, **దక్షిణం:** ప్లాట్ నం.50.

రిజర్వు ధర : రూ. **30,50,000/-** బయానా రూ. **3,05,000/-** బిడ్ పెంపుదల మొత్తం : రూ. **30,500/-**

విక్రయించబడే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: ఆస్తి నం.4: శ్రీమతి ఆర్. శారద భర్త మోపూరి మురళికి చెంది ఉండి అనంతపురం జిల్లా మరియు SRD అనంతపురం, అనంతపురం గ్రామ భూమి, రాజీవ్ కాలనీ పంచాయతీ పరిధిలో గల ఎ. 0-10 సెంట్ల విస్తీర్ణం, సర్వే నం. 8-2, 8-2D, 8-2C, 32-1లోని ఖాళీ ప్లాట్ నం. 39 మరియు 40. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **పశ్చిమం:** ప్లాట్ నం. 47 మరియు 48, **ఉత్తరం:** ప్లాట్ నం. 38 **దక్షిణం:** ప్లాట్ నం.41.

రిజర్వు ధర : రూ. **42,80,000/-** బయానా రూ. **4,28,000/-** బిడ్ పెంపుదల మొత్తం : రూ. **42,800/-**

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఏవైనా తాకట్టు రుణభారాల వివరాలు: లేవు
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఏవైనా కోర్టులు/ట్రిబ్యునల్స్ మొదలైనవాటిలో ఆస్తిపై పెండింగ్‌లో ఉన్న స్టే/స్టేటస్ కో/లిటిగేషన్ వివరాలు : లేవు
బయానా దాఖలుకు చివరి తేది: ఇ–వేలం ముగింపు సమయానికి ముందుగా. ఏదైనా సాంకేతిక సమస్య నివారించుటకు బయానా మొత్తాన్ని తగినంత ముందుగా డిపాజిట్ చేయాలి మరియు ఆస్తి ఐడితో లింక్/ మ్యాప్ చేయాలి.
రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కోసం దిగువ తెలిపిన వెబ్‌సైట్‌లను దర్శించండి:

ఆన్‌లైన్ ఇ–వేలం 10 నిమిషాల అన్‌లిమిటెడ్ ఎక్స్‌టెన్షన్స్‌తో పైన తెలిపిన తేది మరియు సమయానికి వెబ్‌పోర్టల్/వెబ్‌సైట్ **https://baanknet.com** ద్వారా నిర్వహించబడుతుంది. కాగోరు బిడ్డర్లు/ కొనుగోలుదార్లు తమ మొబైల్ నంబరు మరియు చెల్లుబాటు గల ఇమెయిల్ ఐడి ఉపయోగిస్తూ **https://baanknet.com** ద్వారా నమోదు చేసుకోవాలి. (Buyer Registration - link వెబ్‌సైట్ హోమ్‌పేజీలో ఏర్పాటుచేయబడినది) కాగోరు బిడ్డర్లు/ కొనుగోలుదార్లు తదుపరిగా KYC డాక్యుమెంట్లు మరియు బ్యాంక్ వివరాలను అప్‌లోడ్ చేయవలెను. కాగోరు బిడ్డర్లు/ కొనుగోలుదార్లు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో ఏర్పాటుచేసిన బయ్యర్ మాన్యువల్ ద్వారా మార్గనిర్దేశం చేయబడతారు. • విచారణల కొరకు సంప్రదించు నంబరు: 8291220220 & ఇమెయిల్ **ID: support.BAANKNET@psballiance.com** • వేలం సంబంధిత విచారణల కొరకు **arb.tirupathi@unionbankofindia.bank**కు ఇమెయిల్ చేయవలెను లేదా పైన తెలిపిన చిరునామాలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అనంతపురం బ్రాంచ్ (00131)ను మరియు వేలం వివరాలు మరియు ఆస్తి తనిఖీ కొరకు అధీకృత అధికారి శ్రీ ఎన్. విశ్వనాథ రెడ్డి (8328565422) వారిని కూడా సంప్రదించవచ్చు • బిడ్డర్లు తమ బిడ్లు దాఖలుచేయుటకు ముందు మరియు ఇ–వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు ముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://baanknet.com** మరియు **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** దర్శించవలసిందిగా సూచించడమైనది. ఇ–బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత గెలుపొందిన బిడ్డరుకు **PSB Alliance Pvt. Ltd.** ద్వారా ఇమెయిల్ ద్వారా తెలియజేయబడుతుంది.

తేది: 27.02.2026, ప్రదేశం: తిరుపతి సం/- చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి, అసెట్ రికవరీ బ్రాంచ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పకడ్బందీగా పది పరీక్షలు

- సీఎస్, డీఓలకు డీఈఓ ఆదేశం

అనంతపురం ఎడ్యుకేషన్: పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ పూర్తి బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులదేనని డీఈఓ ప్రసాద్‌బాబు స్పష్టం చేశారు. ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్న పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లపై సీఎస్, డీఓలకు నగరంలోని ఆర్ట్స్ కళాశాల డ్రామా హాలులో మంగళవారం వర్క్‌షాపు నిర్వహించారు. డీఈఓ ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. సీఎస్, డీఓలు, ఏడీఓలు, ఇన్విజిలేటర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఏ ఒక్క కేంద్రంలోనూ విద్యార్థులకు అసౌకర్యం కలగకూడదన్నారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించవద్దన్నారు. గదుల వారీగా విద్యార్థుల అలాట్‌మెంట్‌కు సంబంధించి బోర్డులో ప్రదర్శించాలన్నారు. సంబంధం లేని వ్యక్తులు కేంద్రాల ఆవరణలో ఉండకూడదన్నారు.

మాల్ ప్రాక్టీస్, మాస్ కాపీయింగ్‌కు అవకాశం కల్పించొద్దన్నారు. ప్రశ్నపత్రాల బండిళ్లను సీల్డ్ కవర్లలో జాగ్రత్తగా స్వీకరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా సమయానికి ముందే తెరవకూడదన్నారు. పరీక్ష ముగిసిన వెంటనే, జవాబు పత్రాలను తగిన విధంగా ప్యాకింగ్ చేయాలన్నారు. గుడ్డ సంచి (క్లాత్‌బ్యాగ్) పైన సెంటర్, సబ్జెక్టు, మీడియం, విద్యార్థుల వివరాలను స్కెచ్ పెన్‌తో రాసి, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ సంతకాలు చేసి వెంటనే స్పాట్ వాల్యుయేషన్ కేంద్రానికి పంపాలన్నారు. సమావేశంలో ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ వెంకటేష్, అనంతపురం, గుత్తి డీవైఈఓలు శ్రీనివాసరావు, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వెళ్లిన కలెక్టర్

అనంతపురం అర్బన్: కలెక్టర్ ఆనంద్ మంగళవారం విజయవాడకు బయలుదేరి వెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బుధ, గురువారాల్లో రెండు రోజులపాటు కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొననున్నారు. ఆయన తిరిగి ఈ నెల 13న విధులకు హాజరవుతారని కలెక్టర్ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

గుత్తి కోట ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- అధికారులకు జేసీ విష్ణుచరణ్ ఆదేశం

అనంతపురం అర్బన్: ఈ నెల 14, 15 తేదీల్లో గుత్తి కోట ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జేసీ విష్ణు చరణ్ ఆదేశించారు. గుత్తికోట ఉత్సవాల నిర్వహణపై మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో జేసీ సమీక్షించారు. ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు బాధ్యతగా పనిచేయాలని, బందోబస్తు పటిష్టంగా ఉండాలని సూచించారు. మొబైల్ టాయిలెట్లు, తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. రోడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, క్లిన్ అండ్ శానిటేషన్ అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేశారు.సమావేశంలో డీఆర్‌ఓ ఎ.మలోల, జిల్లా పర్యాటక అధికారి జయకుమార్‌బాబు, గుంతకల్లు ఆర్‌డీఓ శ్రీనివాస్, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జేసీ విష్ణుచరణ్

యూట్యూబర్‌పై కేసు నమోదు

అనంతపురం సెంట్రల్: వ్యవసాయశాఖ ఏడీ అల్తాఫ్ అలీఖాన్‌ను బెదిరించి, పరువుకు భంగం కలిగించిన కేసులో యూట్యూబర్ హనుమంత రెడ్డిపై అనంతపురం రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు సీఐ శ్రీకాంత్‌యాదవ్ మంగళవారం వెల్లడించారు. గత ఫిబ్రవరిలో అల్తాఫ్‌ఖాన్‌ను యూట్యూబర్ హనుమంతరెడ్డి కలిసి తాను అడిగినంత డబ్బు ఇవ్వకపోతే నీ కథ చూస్తానని బెదిరించాడని తెలిపారు. ఏడీ ఫొటో వాడుకుని యూట్యూబ్ చానల్‌లో రీల్ వైరల్ చేశాడని వివరించారు. దీంతో తన పరువు, ప్రతిష్టతలను దెబ్బతీశాడంటూ ఫిబ్రవరి 23న పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేయడంతో పాటు హైకోర్టును ఆశ్రయించారన్నారు. దీంతో యూట్యూబర్‌పై చర్యలు తీసుకోవాలంటూ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల ఆధారంగా యూట్యూబర్ హనుమంతరెడ్డిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వాహన షోరూంలలో అక్రమాలపై డీటీసీ తనిఖీలు

అనంతపురం సెంట్రల్: ఆర్టీఏ అధికారుల పేర్లు చెప్పి అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించబోమని వాహన షోరూం నిర్వాహకులను ఉపరవాణా కమిషనర్ (డీటీసీ) ఎం. వీర్రాజు హెచ్చరించారు. కొత్తగా వాహనాలు కొనుగోలు చేసిన వారి వద్ద నుంచి ఆర్టీఏ అధికారుల పేరు చెప్పి అదనపు సొమ్ము వసూలు చేస్తున్నట్లుగా ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో మంగళవారం డీటీసీతో పాటు ఆర్టీఓ సురేష్‌నాయుడు, ఆరుగురు ఎంవీఐలు నాలుగు బృందాలుగా విడిపోయి నగరంలోని ఎనిమిది వాహన షోరూంలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ప్రతి షోరూంలో ఎక్స్ షో రూం ధర, వాహన పన్ను, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ చార్జీలు, రోడ్ సేఫ్టీ సెస్ తదితర వివరాలతో కూడిన ధరల పట్టిక లేకపోవడంతో డీటీసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కున్ హుందాయ్, రిత్విక మోటార్స్, జయలక్ష్మి మారుతీ షోరూంలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అదనపు ధర వసూలు చేసినట్లు వాహనదారులు తగిన ఆధారాలతో ఫిర్యాదు చేస్తే షోరూం నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంవీఐలు శ్రీనివాసులు, సునీత, సునీల్, రాజగోపాల్, రఘునాథ్, లహరి తదితరులు పాల్గొన్నారు.

చైన్‌స్నాచర్ అరెస్ట్

బుక్కరాయసముద్రం: మహిళపై దాడి చేసి, ఆమె మెడలోని బంగారు గొలుసును అపహరించిన కేసులో ఓ యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక పీఎస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుడి వివరాలను అనంతపురం రూరల్ డీఎస్పీ మహబూబ్‌బాషా వెల్లడించారు. గత నెల 14న బీకేఎస్‌లోని గాంధీనగర్ సమీపంలో ఓ హోటల్‌లో ఉన్న ముత్యాల శ్రీదేవి తలపై చైన్ స్నాచర్ ఇనుప రాడ్‌తో దాడి చేసి ఆమె మెడలోని బంగారు గొలుసు లాక్కొని ఉడాయించాడు. ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన బీకేఎస్ సీఐ పుల్లయ్య, ఎస్‌ఐ రాంప్రసాద్ మంగళవారం తడకలేరు వద్ద వాహన తనిఖీలు చేపట్టిన సమయంలో అనుమానస్పదంగా కనిపించిన ఓ యువకుడిని అడ్డుకుని ప్రశ్నించారు. పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పీఎస్‌కు తరలించి తమదైన శైలిలో ప్రశ్నించడంతో చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన విషయం బహిర్గతమైంది. యువకుడిని ధర్మవరం మండలం వసంతపురం గ్రామానికి చెందిన చెడిపోతుల మహేష్‌గా గుర్తించారు. ప్రస్తుతం అనంతపురంలోని ఓబులదేవనగర్‌లో నివాసముంటున్నాడు. నాలుగు తులాల బంగారు గొలుసు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు.

ఎన్ఐసీ డీఐఓగా భారతి

అనంతపురం అర్బన్: కలెక్టరేట్ ఆవరణలోని జాతీయ సమాచార కేంద్రం (ఎన్ఐసీ) జిల్లా ఇన్ఫర్మేటిక్స్ అధికారిగా (డీఐఓ)గా టి.భారతి నియమితులయ్యారు. మంగళవారం ఎన్ఐసీలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీఐఓగా ఉన్న ఎం.రవిశంకర్ కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు బదిలీ అయ్యారు. దీంతో ఏడీఐఓగా ఉన్న భారతికి ఇన్‌చార్జ్ డీఐఓగా బాధ్యతలు అప్పగించారు. రవిశంకర్ చేతుల మీదుగా ఆమె బాధ్యతలను అందుకున్నారు.

గల్లంతైన వ్యక్తి మృతి

ఉరవకొండ రూరల్: మండల పరిధిలోని హంద్రీ–నీవా కాలువలో గల్లంతైన వడ్డే శ్రీనివాసులు మృతదేహమై తేలాడు. ఇంద్రావతి గ్రామానికి చెందిన శ్రీనివాసులు సోమవారం సాయంత్రం తన పొలం నుంచి ఇంటికెళుతూ మార్గమధ్యంలో స్నానం చేసేందుకు హంద్రీ–నీవా కాలువలో దిగాడు. ఆ సమయంలో నీటి ప్రవాహ వేగానికి కొట్టుకుపోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, పోలీసులు, సమీప బంధువులు పరిసరాల్లో గాలించినా ఆచూకీ లభ్యం కాలేదు. మంగళవారం మోపిడి గ్రామ సమీపంలో శ్రీనివాసులు మృతదేహాన్ని పోలీసులు గుర్తించి, వెలికి తీశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

కొడిగెనహళ్లి ఏపీఆర్ఎస్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

పరిగి: మండలంలోని కొడిగెనహళ్లి గురుకుల ప్రతిభావంతుల ఆశ్రమ పాఠశాల, జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని విద్యాసంస్థల జిల్లా కన్వీనర్, పాఠశాల ప్రిన్సిపాల్ నరేంద్ర తెలిపారు. ఈ నెల 31 లోపు ఏపీఆర్ఎస్. ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం 4వ తరగతి చదివే విద్యార్థులు 5వ తరగతిలో ప్రవేశం కోసం, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు జూనియర్ కళాశాలలో ప్రవేశానికి అర్హులన్నారు. ఏప్రిల్ 24న నిర్వహించే ఏపీఆర్ఎస్ క్యాట్, ఏపీఆర్‌జేసీ సెట్‌లో వచ్చే మార్కుల ఆధారంగా ప్రవేశం కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు ఏపీఆర్ఎస్ ప్రిన్సిపాల్ (87126 25065), ఏపీఆర్‌జేసీ ప్రిన్సిపాల్ (87126 25078)ను సంప్రదించాలని కోరారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
ఉచిత శిక్షణ - వసతి
■ LASYAKRISH టెక్నాలజీస్, ATP వారి తరపున కంప్యూటర్ కోర్స్ నందు 3 నెలలు ఉచిత శిక్షణ, వసతి. తర్వాత జాబ్ చూపించ బడును. 7674937927, 9440045441. [A-779621]

REAL ESTATE
HOUSE FOR SALE
■ కంబదూరు, నడిబొడ్డున, RCC బిల్డింగ్, తూర్పు ఫేస్, సింగిల్ బెడ్ రూమ్ గల ఇల్లు, ₹ 11 లక్షలకే అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్. 9490856726. (నో బ్రోకర్స్) [A-779622]

షోరూమ్‌కు బిల్డింగ్ కావలెను
ప్రముఖ షాపింగ్ మాల్‌కు ఈ క్రింది ప్రాంతాలలో మంచి వ్యాపార కూడలిలో 10వేల నుంచి 15వేల చదరపు అడుగుల బిల్డింగ్ 3 ఫ్లోర్స్ (OR) స్థలం ఉండి వెంటనే బిల్డింగ్ నిర్మించి ఇచ్చేవారు క్రింది ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరు.
➤ బాపట్ల ➤ తెనాలి ➤ చిలకలూరిపేట ➤ నరసరావుపేట ➤ అద్దంకి ➤ కనిగిరి ➤ పుత్తూరు ➤ తిరుపతి ➤ రాయచోటి ➤ నగిరి ➤ కదిరి ➤ హిందూపూర్
Cont.No. 9441010499

SERVICES
BUSINESS OFFER
■ సోలార్ Kits - PM Surya Ghar ద్వారా సబ్సిడీ / నాన్ సబ్సిడీ Solar Panels Kits Supply చేయబడును. సోలార్ బిజినెస్ చేయాలని ఆసక్తి ఉంటే Ph : 9000731560. [NA-11538]

WANTED
■ Wanted Staff for Montessori Schools, Anantapur. Vice Principal, AOs, Floor Incharges, Clerks with Computer Knowledge, Office Boys. Cont: 9440414399, 7382485999. [A-1744]
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను.ఉచిత వసతి భోజనం జీ:18K-20K. 9640400073,9160900024 [HA-1914]
■ శ్రీ హర్ష హోమ్‌కేర్ః హైదరాబాద్ నందు వృద్ధులకు, పేషంట్లకు సేవ చేయుటకు బేబికేర్ ఇంటి/వంట పనికి స్త్రీ/పు॥ కావలెను. జీః 19 వేలు- 25వేలు. రూం+మీల్స్ ఫ్రీ. 96522 14397, 91219 85293. యస్.విజయలక్ష్మీ, ఉప్పల్. [G-440]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత ! స్పందన కొండంత !!
→ అద్దెకు → అమ్మకం → రియల్ ఎస్టేట్ → ఫర్నీచర్స్ → ఆటోమొబైల్ → కంప్యూటర్స్ → సర్వీసెస్ → కావలెను
4 లైన్లు రూ॥ 270/-
అదనపు లైను రూ॥ 60/- (GST 5% అదనం)
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ANANTHAPURAMU : 9010567770, 9492288307
DHARMAVARAM & PUTTAPARTHI : 9912220726, 7093150088
HINDUPUR & MADAKASIRA : 9912220723, 9494767933
GUNTAKAL & TADIPATRI : 9912220722
KADIRI : 7093150088
RAYADURG : 9010470185